

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 31 అక్టోబర్ 2024 5 పేజీలు




## వెలుగులు నింపే పండుగ

# దీపావళి

**సూర్య రాజంపేట**

తతః ప్రదోష సమయే దీపాన్ దద్యాన్మనోరమాన్ దేవాలయే మఠే వాపి ప్రాకారోద్యాన వీధిషు గోవాజి హస్తిశాలాయాం ఏవం ఘస్రత్ర యే. పిచ తులా సంస్థే సహస్రాంశౌ ప్రదోషే భూతదర్శయోః ఉల్కా హస్తానరాః కుర్యుః పితణాం మార్గదర్శనం, ఆశ్వీయుజ ధనత్రయోదశి చతుర్దశి నరక చతుర్దశి దీపావళి అమావాస్య మొదలు మూడు పవిత్రదినాలు ప్రదోషంలో మనోహరమైన దీపాలను దేవాలయంలోను, మఠాలలోను, ప్రాకారాలలోను, వీధులందు, గోశాల మొదలైన వానియందు ఉంచాలి. ఇది పితరులకు క్షేమకరమైనది అని శాస్త్రాలు చెబుతున్నాయి.





దీపావళి, దీపాల పండుగగా ప్రసిద్ధి పొందిన ఈ పండుగ, కేవలం వెలుగుల సమారోహం మాత్రమే కాదు ఇది సంపద, సుఖసంతోషాలను కాపాడే లక్ష్మీదేవి మరియు సంపదకర్త అయిన కుబేరుని ఆరాధనకు ఒక అద్భుతమైన అవకాశం. లక్ష్మీదేవిని పూజించడం వలన డబ్బు సమస్యలు తొలగిపోతాయని, ఆర్థిక లాభాలు కలుగుతాయని విశ్వాసం. అలాగే, కుబేరుడిని కూడా పూజించడం వల్ల డబ్బుకు లోటు లేకుండా సౌభాగ్యం, శ్రేయస్సు కలుగుతాయని హిందూ సంప్రదాయం చెబుతోంది. (మిగతా 2లో)

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ప్రసన్న హరికృష్ణ

- అసిస్టెంట్ ప్రొఫెసర్ఉద్యోగానికి రాజీనామా
- యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

రాబోయే ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలనియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీకి జరిగే ఎన్నికల్లోపోటీ చేయడానికి పులి ప్రసన్న హరి కృష్ణ సిద్ధమయ్యారు. ఈమేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని బోయినపల్లి మండలం గుండన్నపల్లికి చెందిన విద్యాధికులు, ప్రొఫెసర్ పులి ప్రసన్నహరికృష్ణ ప్రస్తుతం మెదక్ జిల్లా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులునిర్వహిస్తున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీ మేరకు తన 19 సంవత్సరాల సర్వీసును వదిలి ఉద్యోగానికి రాజీనామచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్చరర్గా ,అసి స్టెంట్ ప్రొఫెసర్ గా విద్యాశాఖ కు విద్యార్థి లోకానికి అందిం చవలసిన సేవలను వృత్తిలో ఉండగానే అందిస్తూ వచ్చాను. అంతకుమించి (మిగతా 2లో)























# వెలుగులు నింపే పండుగ దీపావళి

**సూర్య రాజంపేట**

దీపావళి అనేది ఒక సాంప్రదాయ పండుగ మాత్రమే కాకుండా, ఇది ప్రజల జీవితాలలో వెలుగులు నింపే పండుగ. ఈ పండుగలో అనేక సంప్రదాయ పూజలు, వేడుకలు, మరియు ఆచారాలు ఉంటాయి. దీపావళి పండుగను 5 రోజుల పాటు జరుపుకుంటారు. ఇది ధన త్రయోదశి నుండి మొదలై నరక చతుర్దశి, దీపావళి అమావాస్య, గోవర్ధన్ పూజ, భాయిదూజ్ తో ముగుస్తుంది. ప్రతి రోజు ప్రాముఖ్యతను కలిగి ఉండే ఈ పండుగలో లక్ష్మీదేవి పూజకు ప్రత్యేక స్థానం ఉంటుంది.

**ధన త్రయోదశి మరియు దీపావళి అమావాస్య**

ధన త్రయోదశి రోజు ప్రాముఖ్యత ఏమిటంటే, ఈ రోజు సంపదకు అధిపతిగా కుబేరుని ఆరాధిస్తారు. కుబేరుని పూజించడం ద్వారా వ్యాపార వృద్ధి, ఆర్థిక లాభాలు కలుగుతాయని విశ్వాసం. దీపావళి అమావాస్య రోజున లక్ష్మీదేవిని పూజించడం సంపదకు మరియు సిరికి సాక్షాత్కారంగా భావిస్తారు. ఈ రోజున సాయంత్రం కాలంలో లాంఛనంగా దీపాలను వెలిగించడం ద్వారా మన ఇంట్లో వెలుగులు నింపుతుంది. ఇది ఒక ప్రకాశవంతమైన రాత్రి మాత్రమే కాకుండా, ఆర్థిక అభివృద్ధి, సౌభాగ్యం కలిగించే రాత్రిగా మారుతుంది.

**లక్ష్మీదేవి మరియు కుబేరుడిని పూజించే సంప్రదాయం**

పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి సంపద, సిరి మరియు సంతోషానికి అధిపతిగా పరిగణించబడింది. కుబేరుడు యక్ష రాజు మరియు సంపదకర్తగా భావించబడుతాడు. ఈ ఇద్దరినీ పూజించడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి మరియు సంతోషం కలుగుతుందని విశ్వాసం. దీపావళి రోజున సాయంత్రం లక్ష్మీదేవిని కుబేరుని పూజించడం వల్ల డబ్బు కొరత తొలగిపోతుంది అని పురాణాలు చెబుతున్నాయి. దీని వలన డబ్బుకు లోటు ఉండదు, సంక్షోభాలు తొలగిపోతాయి, మరియు కోరికలు నెరవేరుతాయని అంటారు. ప్రత్యేకంగా శు క్రవారం రోజున లక్ష్మీదేవి మరియు కుబేరుని పూజించడం వలన కుటుంబంలో సిరి మరియు సౌభాగ్యం నిలిచిపోతుంది.

**పూజా విధానాలు**

దీపావళి రోజున లక్ష్మీ పూజ ప్రారంభించే ముందు ఇంటిని శుభ్రం చేయడం, అలంకరించడం, మరియు గోమయాన్ని ఇంటి ఎదుట పోసి దీపాలను వెలిగించడం అనేది ఒక సంప్రదాయ పద్ధతి. ఇలా చేయడం వలన మన ఇంట్లో వెలుగులు నిండి, ఆర్థికంగా అభివృద్ధి కలుగుతుందని విశ్వాసం.

**పూజ సమయంలో లక్ష్మీదేవిని ఇలా ఆరాధించాలి:**

1. దీపం వెలిగించడం - దీపాలను వెలిగించడం ద్వారా కేవలం వెలుగులను మాత్రమే కాదు, అదృష్టాన్ని కూడా ఆహ్వానించడం.
2. పుష్పాలు సమర్పించడం - పుష్పాలు లక్ష్మీదేవికి అర్పించడం ద్వారా మన భక్తిని వ్యక్తపరుస్తాం.
3. నైవేద్యాలు సమర్పించడం - లక్ష్మీదేవికి ప్రియమైన నైవేద్యాలను సమర్పించడం ద్వారా ఆమె అనుగ్రహాన్ని పొందగలం.
4. కుబేరుని పూజ - కుబేరుని పూజ ద్వారా సంపద, సౌభాగ్యం కోరుతూ కుబేరుడు ప్రసన్నం కావాలని ప్రార్థించడం.

**కుబేరుడిని పూజించడం వల్ల కలిగే ప్రయోజనాలు**

కుబేరుడిని పూజించడం వలన అర్థిక సమస్యలు తొలగిపోతాయి. వ్యాపారంలో విజయం, ఉద్యోగంలో అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం పొందేందుకు కుబేరుడు అనుగ్రహిస్తాడు. కుబేరుడిని పూజించేవారు ఎన్నడూ డబ్బు కొరతను చూడరు.

**కుబేరుని పూజలోని కొన్ని ముఖ్యమైన అంశాలు:**

1. శుక్రవారం పూజ - శుక్రవారం లక్ష్మీదేవితో పాటుగా కుబేరుని పూజ చేస్తే అదనపు ఫలితాలు ఉంటాయని చెప్పబడింది.
2. కుబేర యంత్రం - ఇంట్లో కుబేర యంత్రం పెట్టి పూజ చేస్తే అదృష్టం, సంపద వృద్ధి కలుగుతాయని విశ్వాసం.
3. దక్షిణామూర్తిని పూజ - కుబేరుని పూజ ద్వారా దక్షిణామూర్తిని కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయి.

దీపావళి పండుగకు సంబందించిన కొన్ని ప్రధాన మిథ్యాలు

దీపావళికి సంబందించిన కొన్ని ప్రధాన మిథ్యాలు ఉంటాయి. ఈ మిథ్యలు ఈ పండుగకు విశేష ప్రాముఖ్యతను అందించాయి. ఉదాహరణకు, రాముడు రావణుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు దీపాలు వెలిగించి ఆ హర్షాన్ని వ్యక్తపరిచారు. దీనిని తారసపడి దీపావళి పండుగను జరుపుకోవడం ఆరంభమైంది...

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్**

**సూర్య ఆర్మూర్.**

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పెర్కిట్ శివాలయం వద్ద మెప్మా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను చైర్పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము పండించిన మంచి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.ఇట్టి కేంద్రాలలో ఏ గ్రేడ్ రకానికి 2320, బి గ్రేడ్ సన్నరకం 2300 బోనస్ 500 పొందుతూ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మహిళలు కొనుగోలు కేంద్రాల ద్వారా స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ పట్టణ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ తహసిల్దార్ గజానన్,



మున్సిపల్ కమిషనర్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్ను, కౌన్సిలర్లు ఇత్తడి నరసారెడ్డి, చాలా ప్రసాద్, ఆకుల రాము, లిక్కీ శంకర్, ఏఎంసి డైరెక్టర్ ఫయాజ్, టీఎంసీ ఉదయ శ్రీ రాజలింగం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య, ఎడపల్లి**



నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామంలో బుధవారం సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఉన్నదా అధికారుల సూచన మేరకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. దీంతోపాటు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని,ప్రపంచమంతా నిద్రపోతున్న మేల్కొని డ్యూటీ చేసే వ్యవస్థలు పోలీస్ వ్యవస్థ ముఖ్యమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలుగిఉండి ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాల పంపిణీ..

**- టీకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్**

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని కన్నా రెడ్డి, ధర్మ రెడ్డి, గ్రామాలలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 211 పశువులకు టీకాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేస్తున్నామని తెలిపారు. రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు టీకాలు వేయించుకోవాలన్నారు. సరైన కాలంలో సక్రమంగా టీకాలు వేయించుకుంటే వ్యాధులు రాకుండా నివారించ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది అరుణ, గౌస్, కుమార్, పరంధాములు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ప్రసన్న హరికృష్ణ

(మొదటి పేజి తరువాయి)

సేవ చేయాలనే తపనతోవిద్యావ్యవస్థనుబాగు పరచాలి అంటే నాయకుడైతేనే సాధ్యమనే దృక్పథంతో తన అసిస్టెంట్ ప్రొఫెసర్ బాధ్యతలకు రాజీనామా చేశానని ప్రసన్న తెలిపారు.పేద ధనిక అనుభేదం లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్య మైన విద్యను అందించేందుకు, విశ్వవిద్యాలయాలు విద్యాల యాలు కళాశాలలలో ప్రభుత్వ నాణ్యమైన ఉచిత విద్యను కార్పోరేట్ స్థాయిలలో అందిం చేందుకు కృషి చేస్తానని అన్నా రు.విధుల నిర్వహణ లోనే నాలుగు జిల్లాలలో ప్రచారం నిర్వహించానని తెలిపారు. వివిధ ఉద్యోగ సంఘాల నేత లను,నిరుద్యోగులు ఉద్యోగులనుకలిశానని తెలిపారు. పూర్తి ప్రచార నిర్వహణ కోసం,పట్టభద్రుల ప్రతినిధిగా గెలుపు కోసం తమసేవకై,తన ఉద్యోగా నికి రాజీనామా చేసి వచ్చానని అన్నారు.అందరూ సహకరించి తన గెలుపుకు కృషిచేయాలని ఈసందర్భంగా కోరారు.ఎమ్మెల్సీగా తనను అత్యధిక మెజా ర్టితో గెలిపించాలని,విద్యావ్యవస్థకు,విద్యార్థి లోకానికి సేవచేసే బాగ్యం కల్పించాలని ప్రొఫసర్ ప్రసన్న హరికృష్ణ వేడుకొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎల్లారెడ్డి డి ఎల్ పి ఓ సురేందర్**

**సూర్య నాగిరెడ్డిపేట్,**



రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 6 వ తేదీ నుండి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారుచేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను సేకరించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టి, బిసి ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల వారిని మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఎం ఎస్ ఓ స్వాతి, పంచాయతీ కార్యదర్శులు, ఎన్యూమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణనను సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య రెంజల్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కులగణనను సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిబ్బందితో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో కుల గణన సర్వేను ప్రకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలను చేపట్టాలని ఆదేశించారన్నారు. గ్రామాలలో ప్రతిరోజు 10 గృహాల చొప్పున సర్వేను చేపట్టి ఎటువంటి పొరపాట్ల లేకుండా నమోదు చేయాలని, ఒకటి రెండుసార్లు పరిశీలన చేసుకొని నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి వెంకటేష్ జాదవ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్, పశు వైద్యాధికారి విట్టల్, ఆర్ ఐ రవికుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, ఎంపీవో రఫీ అహ్మద్, ఏపీఎం చిన్నయ్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు రాష్ట్రీయ ఏక్తా దివస్

**సూర్య, సదాశివనగర్**




ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న ఉక్కు మనిషిగా పిలు వబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ 148 జయంతిని పురస్కరిం చుకొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ నిర్వ హిస్తున్నారు. 2014లో ఎన్డీఏ ప్రభు త్వం దీన్ని ప్రకటిం చింది దీని ఉద్దేశం యొక్కఐక్య త ,సమగ్రత, మరియు బాధ్య తను తెలియజేస్తుంది. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశా న్ని ఏకీకరణ చేయుటలో తన త్యాగాలు, సేవలు గుర్తుగా ఈ రోజునునిర్వహిస్తున్నారు. సమై క్యత సమగ్రత మరియు అస లైన సంభావ్య బెదిరింపులను తట్టుకోవడానికి మనదేశంయొ క్క సభావిక బలం మరియు స్థితిస్థాపకతను తిరిగి ధృవీక రించడానికి అవకాశాన్ని కల్పి స్తుంది. దేశ ప్రజలు, కళాశాల లు పాఠశాలల్లో ఈరోజు ప్రత్యే క ప్రతిజ్ఞలు చేయిస్తారు. ఆ ప్ర తిజ్ఞ ఈ విధంగా ఉంటుంది. దేశం యొక్క ఐక్యత సమగ్ర త,భద్రతను సంరక్షించ డానికి నన్ను నేను అంకి తం చే స్తానని ,నాతోటి దేశ స్థులతో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి తీవ్రంగా కృషి చేస్తా నని గంభీరంగాప్రతిజ్ఞచేస్తున్నా ను.సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శానికత మరియు చర్య ల వల్ల సాధ్యమైన నా దేశ సమై క్యత స్ఫూర్తితో నేను ప్రతిజ్ఞ చేసు న్నాను. నా దేశం యొక్క అంతర్గత భద్రతను నిర్ధారించ డానికి నా సొంత సహకారం అంది స్తానని నిర్ణయిం చకున్నాను. ఈ అక్టోబర్ 31 నాడే మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నీ సొంత అంగరక్షకులే హత్య చేయడం జరిగింది.దీన్నికూడా కాంగ్రెస్ ప్రభు త్వాలు, కాంగ్రెస్ పార్టీ జాతీయ సమై క్యత దినోత్సవంగా నిర్వహిస్తుంది. దేశానికి బయట శత్రువుల కన్న అంత ర్గత శత్రు వలతోనే ప్రమాదం పొంచి ఉంది.దేశం భద్రంగా లేకపోతే ప్రజాజీవనం పై తీవ్ర ఒడదోడుకులు ఉంటాయి.



---

బిఆర్ఎస్ పోరాట ఫలితమే

## విద్యుత్ ఛార్జిలు పెంచకపోవడం

**-మాజీ జడ్పీ చైర్మన్ విఠల్ రావు**

**సూర్య, నిజామాబాద్**




రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే ప్రభుత్వం విద్యుత్ ఛార్జిలు పెంచలేదని నిజామాబాదు జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ ఆయన మాట్లాడుతూ 18,500కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై పడకుండా ఆపడంలో విజయం సాధించినట్లు తెలిపారు. డిస్కాం ద్వారా గత పది నెలల్లో 18,500కోట్ల భారాన్ని ప్రజలపై మోపడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ వాటికి వ్యతిరేకంగా పబ్లిక్ హియరింగ్ లో పాల్గొని ఈఆర్ సిని ఒప్పించినట్లు వెల్లడించారు. 24 గంటల నాణ్యమైన కరెంట్ సరఫరా చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ గా పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, పరిశ్రమలకు నిరంతర కరెంటు ఇవ్వడం వలన మన రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రేట్లు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామ్ కిషన్ రావు, సిర్పరాజు, సుధాం రవిచందర్, దండు శేఖర్, సత్యాప్రకష్, ఎనగందుల మురళి, నవేద్ ఇక్బాల్, నీలగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక

**సూర్య, మాక్లూర్**



మండలంలోని కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడమైదనంలో బుధవారం రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సబ్ జూనియర్ బాలికల ఉమ్మడి జిల్లా జట్టును తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఎంపిక చేసినట్లు జిల్లా హ్యాండ్ బాల్ అధ్యక్షుడు గంగా మోహన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,పింజ సురేందర్,రాజేష్, బాబూరావు, సునీత,రమణ,మాధురి,అజ్మత్ రజిత,అనుష,సంజీవ్,విద్యార్థులు,పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ వివరాల సర్వేపై శిక్షణ

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ రైతువేదిక భవనంలో బుధ వారం రోజు సామాజిక ,ఆర్థిక, విద్య , రాజకీయ వివరాల సర్వే పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ., సర్వేలో పేర్కొన్నటువంటి వివరాలను ప్రతి ఒక్కరూ పకడ్బందీగా కుటుంబ వివరాలు నమోదు చేయా లని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు, అంగన్వాడి ఉపాధ్యాయులకు, ఆశ కార్యకర్తలు, ఐకెపి ఉద్యోగులకు సర్వేలో చేపట్టవలసిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లతా, ఎంపీడీవో భారతి, ఎంపీ ఓ మెహబూబ్, ఏపిఎం గంగాధర్ యాదవ్, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు సుమలత పాల్గొన్నారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

**- కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కానిస్టేబుల్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ.. కోన రెడ్డి ( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ) , మధు సూదన్ రెడ్డి( సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) మొదటగా పదవి విరమణ శు భాకాంక్షలు అని తెలిపారు. పదవి విరమణ తరువాత ఏమి చేయాలి అనే దానిపై ముందస్తుగా అందరు ఒక ప్రణాళిక తయారు చేసుకోవాలి. ముందస్తు ప్రణాళిక లేనిచో మాసింకగా ఏన్నో సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది అని తెలిపారు. మనము ప్రతి రోజు ఏదో ఒక పని చేయటము వలన మనము ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. రిటైరిమెంట్ అనం తరం పోలీసు శాఖ నుండి రావల సిన అన్నిరకాల రిటైర్మెంట్ బెని ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని తెపినారు. రిటైరిమెంట్ అనంతరం ఆ భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగి లిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుం టున్నాను అని తెలిపారు.మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేని వని , ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మాతో సంప్రదించండి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ యాకూబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, ఆర్ఐలు నవీన్ కుమార్, కృష్ణ, సంతోష్ కుమార్, సీఐలు మరియు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలవిద్యార్థి

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ యూనివర్సిటీ నిజామాబాద్ పరిధిలో అంతర్ కళాశాల కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డి విద్యార్థి పి. సందీప్ కుమార్ M.A తెలుగు (ద్వితీయ సంవత్సరం ) ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్టు ఇంచార్జ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి .శ్రీనివాసరావు తెలిపారు. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు కళాశాల నుండి ప్రాతినిధ్యం వయిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి పి. సందీప్ కుమార్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమాం, అధ్యాపకులు ప్రశంసించి అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఉత్తమ క్రీడా స్ఫూర్తిని చాటుతూ వివిధ క్రీడాంశాలలో జాతీయ స్థాయిలో రాణించటం, చదువుతోపాటు ,క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచటం అభినందనీయం అన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేపై సమావేశం నిర్వహించిన ఆర్డిఓ మన్నే ప్రభాకర్

**సూర్య, ఎల్లారెడ్డి**



సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎలిమినేటర్తో అవేర్నెస్ ప్రోగ్రాం ను స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం అర్ డి ఓ మన్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నిర్వహణలో అవసరమైన పారం లని ,మార్గ దర్శకాల వివరణ, ఇండ్ల జాబితా ను, చేపట్టాలని సర్వే వివరాల షెడ్యూలో ప్రజలకు చేరేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు, నవంబర్ 6 నుండి సర్వే ని చేపట్టాలని సూచించారు , సర్వే చేస్తున్న సమయంలో కుటుంబాలకు ,చెందిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు , ధరణి పాస్ పుస్త కాలు, కుటుంబ యజమాని వద్ద ఉంచుకునేలా ప్రచారం చేయాలని తెలియజేశారు కుటుంబ వివరాలను సేకరించిన అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల తో పొందుపరిచే ఏర్పాట్లు చేయాలని తెలిపారు, కుటుంబం నుంచి సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచాలని యాన్యుమరేటర్లకు సూచించారు,ఎన్యుమారెటర్లకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహేందర్ కుమార్ ,మండల అభివృద్ధి అధికారిని లక్ష్మి, , ఎంపీఓ ప్రకాష్ తో పాటు తదితర అధికారులు పాల్గొన్నారు

## స్వచ్ఛ దీవాలి,శుబ్ దివాలి కార్యక్రమం

**సూర్య భీమ్గల్**




భీమ్గల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ మున్సిపల్ డైరెక్టర్ గౌతమ్ ఐఏఎస్,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ దీవాలి,శుబ్ దివాలి 2024 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.చేతితో మట్టి దీపాలు ఎలా తయారు చేయాలో గొల్లపల్లి భోజన్న అన్నదమ్ములు చేసి చూపించారు. అలాగే బోదిరే గల్లీలో ఉన్న గ్లోబల్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహాయంతో తయారు చేసిన పరికరాలను ప్రదర్శించడం జరిగింది.ఈ ప్రదర్శన చేసిన పిల్లలందరికీ, ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యకి మున్సిపాలిటీ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సిహెచ్ గంగన్న,బోదిరే నర్సయ్య, మున్సిపల్ ఆర్ ఐ రాజేశ్వర్,జూనియర్ అసిస్టెంట్ నవీన్,బిల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,గల్లి కాలనీ వాసులు,స్కూల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి విరాళం అందచేత

**సూర్య బీబీపేట్**



బీబీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ( బాలుర ) పూర్వ విద్యార్థి చింతకింది కళాకర్ సహకారంతో ఒక లక్షా యాభై వేల వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నారు .పూర్వ విద్యార్థి తిమ్మ య్య గారి సుభాష్ రెడ్డి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తన స్వంత నిధులు సుమారు ఆరు కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించిన విషయం తెలిసిందే .అయితే తాను విద్యనభ్యసించిన పాఠశాలకు ఎదో రకంగా సహాయం అందించి విద్యార్థుల అభ్యున్నతికి కోసం సహాయపడాలనుకున్న కళాకర్ తాను ఉద్యోగం చేస్తు న్న కెనరా బ్యాంకు వారి సహకారంతో ( సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ) కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆలోచన చేయగా స్థానిక ఉపాధ్యాయులు ,యాజమాన్యం ,ప్రముఖుల సలహాలు ,సూచనల మేరకు ల్యాబ్ ఏర్పాటుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాకర్ వివరించారు. ఈ మేరకు బుధవారం పాఠశాల యాజమాన్యానికి కెనరా బ్యాంకు అధికారుల ద్వారా చెక్ అందజేశారు.అతిత్వరలో ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహణ కు సన్నాహాలు చేయనున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రా రెడ్డి వివరించారు.

